నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 64 | ఆదివారం, 02 ఆగస్టు, 2026 | పేజీలు - 4 | వెల : 3/-




## హేట్ స్పీచ్ బిల్లు ప్రభుత్వంతోనే మొదలుకావాలి

- ముందుగా సీఎం రేవంత్ రెడ్డి భాష మారాలని కేటీఆర్ వ్యాఖ్య



**వాస్తవ తెలంగాణ** హేట్ స్పీచ్ బిల్లు అమలు ప్రభుత్వంలో ఉన్నవారితోనే ప్రారంభం కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. "ముందు మీరు హేట్ స్పీచ్‌లు ఇవ్వడం మానేయండి. సీఎం రేవంత్ రెడ్డి తన భాషను అదుపులో పెట్టుకోవాలి" అని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తోందని ఆరోపించిన ఆయన, జంతర్ మంతర్ విద్యార్థుల ఆందోళనలకు సంబంధించిన రీల్స్ తొలగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో ఒక పోస్టును రీట్వీట్ చేసిన వ్యక్తిని 15 రోజుల పాటు జైలులో ఉంచారని ఆరోపించారు. సాంప్రదాయ మీడియాను ప్రభావితం చేయగలిగినా, సోషల్ మీడియా వల్లే ప్రభుత్వాల్లో చలనం వస్తోందని, యువత మార్పుకు కారణమవుతోందని కేటీఆర్ అన్నారు. "జెన్ జీ సీబీఐ, ఈడీకి భయపడే తరం కాదు" అని పేర్కొన్నారు. తెలంగాణలో ఓ కేంద్ర మంత్రి కుమారుడికి సంబంధించిన మైనర్ బాలికపై అఘాయిత్యం కేసును ప్రధాన మీడియా ప్రసారం చేయలేదని, సోషల్ మీడియా వల్లే బాధితురాలికి న్యాయం జరిగిందని ఆరోపించారు. జర్నలిస్టులపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నా మీడియా యాజమాన్యాలు ప్రశ్నించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.

## సామాన్య ప్రజానీకం గొంతుక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి





**వాస్తవ తెలంగాణ** కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజానీకం గొంతుకగా నిలుస్తూ...వారి సమస్యలను సమాజం ముందుకు తీసుకొస్తూ... ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో నవ తెలంగాణ దినపత్రిక తనదైన పాత్రను పోషిస్తోంది. అణగారిన వర్గాల సమస్యలను నిత్యం వెలుగులోకి తీసుకొస్తూ పాఠకుల విశ్వాసాన్ని సంపాదించుకుంది. నవ తెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని యాజమాన్యానికి, సంపాదకవర్గానికి, పాత్రికేయులకు, సిబ్బందికి, పాఠకులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నిజాయితీ, నిష్పాక్షికత, సామాజిక బాధ్యతను కాపాడుకుంటూ ప్రజలకు విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో నవ తెలంగాణ దినపత్రిక ప్రశంసనీయ సేవలు అందిస్తోంది. ఇదే నిబద్ధతతో ముందుకు సాగుతూ జర్నలిజంలో మరింత ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నా. ఈ వార్షికోత్సవం నవ తెలంగాణకు కొత్త ఉత్సాహాన్ని, మరింత అభివృద్ధిని, ఆర్థికంగా మరింత బలోపేతాన్ని తీసుకురావాలని... పత్రిక మరిన్ని మైలురాళ్లు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.

# భద్రాచలం వద్ద.. గోదావరి ఉధృతి



## మూడో ప్రమాద హెచ్చరిక అమలు

నీటిమట్టం 56.10 అడుగులు .. 15.97 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం

లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక .. అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు



**భద్రాచలం, వాస్తవ తెలంగాణ**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటల నాటికి గోదావరి నీటిమట్టం 56.10 అడుగులకు చేరుకోగా, నదిలో 15,96,899 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. నీటిమట్టం 53 అడుగులు దాటడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులు కాగా, ఆ సమయంలో 9,32,288 క్యూసెక్కుల ప్రవాహం ఉంటుంది. రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి 48 అడుగులు, ప్రవాహం 11,44,645 క్యూసెక్కులు. ప్రస్తుతం నీటిమట్టం 56.10 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం నమోదవుతున్న 15.97 లక్షల క్యూసెక్కుల ప్రవాహం మూడో హెచ్చరిక స్థాయి వద్ద నమోదయ్యే 14,26,684 క్యూసెక్కుల కంటే అధికంగా ఉంది.

**1986లో చారిత్రక రికార్డు..**

వరద ఉధృతి నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు నది ఒడ్డుకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ, పోలీసు, విపత్తు నిర్వహణ శాఖల అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు.
భద్రాచలం వద్ద గతంలో నమోదైన వరద రికార్డులను పరిశీలిస్తే, 1986లో అత్యధికంగా 75.60 అడుగుల నీటిమట్టంతో 27.02 లక్షల క్యూసెక్కుల ప్రవాహం నమోదై చారిత్రక రికార్డుగా నిలిచింది. ఇటీవల కాలంలో 2022లో 71.30 అడుగుల నీటిమట్టంతో 24.43 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం నమోదైంది. ప్రస్తుతం నీటిమట్టం ఆ రికార్డులకు దూరంలో ఉన్నప్పటికీ, గోదావరి ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున వరద ప్రవాహంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పరిస్థితిని బట్టి హెచ్చరికలు, సహాయక చర్యలను మరింత విస్తరించనున్నట్లు వెల్లడించారు.

## దసరా నాటికి.. పెద్దపల్లి ఆర్టీసీ డిపో ప్రారంభం



**వాస్తవ తెలంగాణ** గ్రామీణ ప్రాంతాలకు ప్రజారవాణా సేవలను విస్తరించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. శనివారం తుర్కల మద్దికుంట గ్రామంలో పెద్దపల్లి నుండి చొప్పదండి వరకు వెళ్లే నూతన ఆర్టీసీ బస్సును ఆయన ప్రారంభించి, జూలపల్లి వరకు స్వయంగా ప్రయాణించి ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే దసరా నాటికి పెద్దపల్లి ఆర్టీసీ డిపోను అందుబాటులోకి తెస్తామని, దీనివల్ల గ్రామీణ ప్రాంతాలతో పాటు హైదరాబాద్ సహా రాష్ట్రంలోని ప్రధాన నగరాలకు రవాణా సౌకర్యం పెరుగుతుందని చెప్పారు. ఆర్టీసీ చిత్రపటంలో పెద్దపల్లి డిపో పేరును చేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. గత పాలకులు ప్రజా సమస్యలను విస్మరించారని విమర్శిస్తూ, రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి కొత్త చట్టం

- మంత్రి పొన్నం ప్రభాకర్



**వాస్తవ తెలంగాణ** అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాలను నిరోధించేందుకు ఈ సమావేశాల్లోనే కొత్త చట్టాన్ని తీసుకురానున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో జరిగిన సెలెక్ట్ కమిటీ సమావేశంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, హేట్ స్పీచ్ బిల్లుపై చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ, వారం రోజుల్లో మరోసారి కమిటీ సమావేశమై సభ్యుల సూచనలు స్వీకరిస్తుందని తెలిపారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు నివేదిక సమర్పించనున్నట్లు చెప్పారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలగకుండా, వ్యక్తుల గౌరవాన్ని కాపాడేలా చట్టం రూపొందిస్తామని, రాజకీయ పార్టీలతో పాటు సమాజంలోని ప్రముఖుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి పొన్నం వెల్లడించారు.

## నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్ చట్టాలను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రక్షణ సేన ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ కార్యక్ర మంలో ఆమె మాట్లాడారు. ఆ చట్టాలకు వ్యతిరేకంగా తమిళనాడు, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలు తీర్మానాలు చేశాయని ఆమె గుర్తుచేశారు. కార్మికులకు, ఉద్యోగులకు, టీచర్లకు అన్యాయం జరగనివ్వబోమని ఆమె స్పష్టం చేశారు. టీఆర్ఎస్ కార్మికుల ఫ్రెండ్లీగా అండగా ఉంటుందని తెలిపారు. పరిణితి చెందిన ప్రజాస్వామ్యం అంటే ఆ దేశంలో పనిచేసే ప్రజలకు సంతోషంగా పనిచేసే వాతావరణం కల్పించాలన్నారు. ట్రేడ్ యూనియన్ అంటే రాజ్యాంగ బద్ధంగా మనకు దక్కిన హక్కు అనీ, దాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలో కనీస వేతనం రూ.20 వేలు ఉండాలని, సీఎం అయ్యాకేమో రూ.16 వేలు ఇస్తామంటూ రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. షెడ్యూల్ ఆఫ్ ఇండస్ట్రీస్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లను చలాన్ల పేరుతో శ్రమదోపిడీ చేస్తున్నారనీ, ఐటీ, ఫార్మా రంగాల్లో యూనియన్లు లేకపోవడంతో అక్కడా అదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ సంతోషంగా ఉన్నప్పుడే దేశం ముందుకెళుతుందనీ, అలాంటి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆమె గుర్తుచేశారు.



# రెండు రోజుల్లోనే ఎస్ఐఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలి

**మేడ్చల్ జిల్లాపై ఈసీఐ కార్యదర్శి నవీన్ కుమార్ సీరియస్ సమీక్ష**
**పెండింగ్ ఫారాలు వెంటనే పరిష్కరించండి**
**ప్రతి ఓటరికి నోటీసులు తప్పనిసరిగా అందాలి**
**ప్రైవేట్ భవనాల నుంచి ప్రభుత్వ భవనాలకు పోలింగ్ కేంద్రాల మార్పు**
**ఒక్కో పోలింగ్ కేంద్రానికి 1,200 మంది ఓటర్ల ప్రామాణికత పాటించాలి**
**రాజకీయ పార్టీలకు సమాచారం ఇచ్చిన తర్వాతే మార్పులు**
**తిమ్మాయిపల్లి, దూల్లపల్లిలో క్షేత్రస్థాయి తనిఖీలు**



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఫారమ్‌ల డిజిటైజేషన్, మ్యాపింగ్ ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కార్యదర్శి నవీన్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఇంకా మిగిలి ఉన్న రెండు రోజుల గడువును సమర్థంగా వినియోగించుకుని లక్ష్యాలను గడువుకంటే ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరి, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలతో కలిసి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పురోగతిపై జిల్లాల వారీగా సమీక్ష చేపట్టిన ఈసీఐ కార్యదర్శి, మేడ్చల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పనులు ఇతర జిల్లాలతో పోలిస్తే వెనుకబడి ఉన్నాయని పేర్కొన్నారు. అందుకు గల కారణాలను అధికారులు వివరించారని తెలిపారు.

**-పెండింగ్ ఫారాలపై ప్రత్యేక దృష్టి**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారాలు, ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని ఈఆర్‌వోలకు ఆదేశించారు. బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు నేరుగా ఓటర్లను సంప్రదించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అంశంపై ఎన్నికల సంఘం అత్యంత కచ్చితత్వంతో వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు.

**-మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి**

ఇంకా మ్యాపింగ్ పూర్తి కాని ఓటర్ల వివరాలను త్వరగా సేకరించాలని, ముఖ్యంగా నివాసం మారిన వారిని గుర్తించి తుది నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ల పనితీరుపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులు చేస్తున్న ఓటర్ల సమస్యలు సకాలంలో పరిష్కారమవుతున్నాయా అని అధికారులను ప్రశ్నించారు.

**-ప్రతి నోటీసు ఓటరికి చేరాలి**

జిల్లాలో భారీ సంఖ్యలో నోటీసులు జారీ చేయాల్సి ఉన్నందున ప్రతి నోటీసు సంబంధిత ఓటరికి తప్పనిసరిగా అందేలా చూడాలని ఆదేశించారు. వచ్చిన అభ్యంతరాలు, వివరణలను పట్టికలతో సహా ఈఆర్‌వోలు పరిశీలించి తుది నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

**-పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ**

పోలింగ్ కేంద్రాలు సాధ్యమైనంత వరకు ప్రభుత్వ భవనాల్లోనే ఉండాలని, ప్రస్తుతం ప్రైవేట్ భవనాల్లో ఉన్న కేంద్రాలను ప్రభుత్వ భవనాలు లేదా కమ్యూనిటీ హాళ్లకు మార్చాలని సూచించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి 1,200 మంది ఓటర్లను ప్రామాణికంగా తీసుకుని హేతుబద్ధీకరణ చేపట్టాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల మార్పులు లేదా ఇతర సవరణలు చేపట్టే ముందు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

**-85 శాతం పని పూర్తయింది: కలెక్టర్**

జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరి మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలతో కూడిన పూర్తిస్థాయి పట్టణ జిల్లా అని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 24.60 లక్షల జనాభా ఉండగా, 2025 నాటికి అది సుమారు 48 లక్షలకు చేరుకుందని వివరించారు. ఎన్యుమరేషన్, డిజిటైజేషన్ ప్రక్రియలో ఇప్పటివరకు 85 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 15-16 శాతం పనులను మరో రెండు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్ఐఆర్, మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిని ఈసీఐ కార్యదర్శికి వివరించారు.

**-క్షేత్రస్థాయిలో తనిఖీలు**

సమీక్ష అనంతరం ఈసీఐ కార్యదర్శి నవీన్ కుమార్ మేడ్చల్ నియోజకవర్గంలోని తిమ్మాయిపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూల్లపల్లి ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. అక్కడ కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి బూత్ లెవల్ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఈఆర్‌వోలు వెంకట్ రెడ్డి, సంచిత్ గంగ్వార్, పింకెష్ కుమార్, రాధిక గుప్తా, మయాంక్ సింగ్, ఆర్‌డీవో మాలతి, ఏఈఆర్‌వోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ యువత ఆత్మగౌరవంపై దెబ్బ

**ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను అవమానించే వ్యాఖ్యలు బాధాకరం -- సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి**



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** తెలంగాణలో లక్షలాది మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను "జతీఅఎఅఖుశ్రీ ఔషూర్వ" అంటూ సంబోధించడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి, ఉద్యోగాల కోసం శ్రమిస్తున్న యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే యువతను నిరుత్సాహపరిచే వ్యాఖ్యలు చేయడం కంటే, వారికి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి వీరారెడ్డి నరేందర్ రెడ్డి కొన్ని ప్రశ్నలు సంధించారు.జీవితంలో ఎప్పుడైనా ఏదైనా పోటీ పరీక్ష రాశారా? ఎప్పుడైనా ఉద్యోగ ఇంటర్వ్యూకు హాజరయ్యారా? ఎప్పుడైనా ఏదైనా వృత్తిపరమైన సంస్థలో ఉద్యోగిగా పనిచేశారా?ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల సామర్థ్యాన్ని ప్రశ్నించడం కంటే, వారి ప్రతిభను గుర్తించి, నైపుణ్యాలను పెంపొందించే విధానాలను ప్రభుత్వం రూపొందించాలని ఆయన సూచించారు.తెలంగాణ యువతే రాష్ట్ర భవిష్యత్తని పేర్కొన్న వీరారెడ్డి నరేందర్ రెడ్డి, యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ముఖ్యమంత్రి వెంటనే వెనక్కి తీసుకుని, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# హైదర్ నగర్ లో ది చెన్నై షాపింగ్ మాల్ ఎగ్జిబిషన్ మేళా



**కూకట్ పల్లి, ఆగస్ట్ 1(వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి హైదర్ నగర్ లోని భ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ లో ది చెన్నై షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అతిపెద్ద ఎగ్జిబిషన్ సేల్ ను శనివారం సినీనటి అనసూయ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆగస్టు ఒకటి నుండి తొమ్మిదవ తేదీ వరకు ఈ మెగా ఎగ్జిబిషన్ సేల్ కొనసాగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఈ మెగా సెల్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ లేటెస్ట్ కలెక్షన్స్ పైన ప్రత్యేకమైన ఆఫర్స్ పెడుతూ వినియోగదారులకు సరసమైన ధరలకే ఈ అవకాశాన్ని అందిస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ తొమ్మిది రోజుల్లో ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి వెంకట్ రెడ్డి,కృష్ణారావు,చెన్నై షాపింగ్ మాల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**వర్షాల నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి**




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు /1** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంజిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా సదాశివపేట మండలంలోని పాఠశాలల భద్రతా పరిస్థితులనుపరిశీలించేందుకు అధికారుల బృందం నేడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.ఈ తనిఖీల్లో తహసిల్దార్ జి. హరిచంద్ర ప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పి. అంజనీ దేవి,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. వెంకటేష్, మరియు మండల విద్యాధికారి ఎన్. శంకర్‌లి పాల్గొన్నారు.అధికారుల బృంద ప్రాథమికోన్నత పాఠశాల మద్దికుంట - ఇంగ్లీష్ , ఉర్దూ మీడియం పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాల మెలిగిరిపేట, ప్రాథమిక పాఠశాల నాగులపల్లి పాఠశాలలను సందర్శించి ప్రతి పాఠశాలలో తరగతి గదుల పైకప్పులు, గోడలు, పాఠశాల ఆవరణ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా శిథిలావస్థలో ఉన్న గదులగురించి ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న గదులను గుర్తించి, వాటిని వెంటనే మూసివేసి విద్యార్థుల రాకపోకలకువినియోగించవద్దని ఆదేశించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు అవసరమైన భద్రతా సూచనలు జారీ చేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వర్షాల సమయంలో విద్యార్థుల ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పాఠశాల ఆవరణలో నీరు నిల్వ లేకుండా చూడాలని, విద్యుత్ తీగలు మరియు ప్రమాదకర ప్రాంతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యా బోధనకు ఎటువంటి ఆటంకం కలగకుండా అవసరమైతే తాత్కాలిక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నామని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జన్మదిన సందర్భంగా ఏడుపాయలవనదుర్గామాతను దర్శించుకున్న 12వ కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు



**సదాశివపేట.వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు/ 1** సంగారెడ్డి జిల్లాసదాశివపేట మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని, సదాశివపేట పట్టణం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ ఆశాడ మాసంలో అమ్మవారి ఉత్సవాలలో భాగంగా తన పుట్టినరోజు రావడం ఎంతో సంతోషంగా ఉందని వారి అభిప్రాయాన్నితెలియపరిచారు. వర్షాలు సకాలంలో పడి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వన దుర్గ మాతను కొరుకున్నానని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కుటుంబ సభ్యులు అంజలి నాగరాజ్ సాయి, మధు, పద్మ, అఖిల్, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.జన్మదిన సందర్భంగా పులిమామిడి మమతకు 12వ వార్డు ప్రజలు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సదాశివపేటయూత్త దేవి హాఫ్ సారీ వేడుకలో పాల్గొన్న వీరశైవ లింగాయత్ సమాజ ప్రముఖులు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు శివశ్రీ లోకేష్ అర్చన దంపతుల కుమార్తె యోధాదేవి హాఫ్ సారీ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షులు బిడకన హనుమంతు బసవరాజ్ అడ్వకేట్, ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సతీష్ వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గదిగా రాజు కార్యనిర్వాక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, వైద్యనాథ్, సింధోల్ వినోద్ పాటు వీరశైవ లింగాయత్ సమాజ ప్రముఖులుసభ్యులు హాజరై యూత్త దేవికి ఆశీర్వచనాలు అందించి, లోకేష్ అర్చన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమాజ సభ్యులు మాట్లాడుతూ, ఇలాంటి శుభకార్యాలు కుటుంబ బంధాలనుసామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

# వృద్ధుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి -- వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి ఆగస్టు 01 (వాస్తవ తెలంగాణ )** కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ 6వ ఫేజ్‌లోని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ శనివారం సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కెపిహెచ్బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి గురు ప్రసాద్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి, సీనియర్ సిటిజన్స్ పార్క్ అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, వృద్ధులకు ప్రశాంతమైన వాతావరణంలో విహరించేలా పార్కులను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేయడం అత్యంత అవసరమని అన్నారు. కేపీహెచ్‌బీ 6వ ఫేజ్ సీనియర్ సిటిజన్స్ పార్క్‌లో నెలకొన్న సమస్యలను పార్లమెంట్ సభ్యులు ఈటెల దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వినతిపత్రంలో పార్కు గ్రౌండ్ ఎత్తు పెంపు, ప్రహరీ గోడ ఎత్తు పెంపు, నాణ్యమైన బెంచీల ఏర్పాటు, పూల మొక్కలు, నీడనిచ్చే చెట్ల పెంపకం, తగినన్నీ విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కు నిర్వహణను మెరుగుపరచడం వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పార్కు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎమ్. కోటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సుబ్బరాజు, శివశంకర్ రెడ్డి, ప్రొఫెసర్ అప్పారావు,రామకృష్ణ,భానుమతి,గాయత్రి,రమణారావు,జనార్ధన్, కొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులను దూషించిన సీఎం క్షమాపణ చెప్పాలి

## విద్యార్థులపై వ్యాఖ్యలు సరికావు
## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి
## బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్, టౌన్:-** ఇంజినీరింగ్ విద్యార్థులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో శనివారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండె పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి హోదాలో ఉండి విద్యార్థులను "క్రిమినల్స్", ''సైకోలు''గా సంబోధించడం ఖండనీయమన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరిన విద్యార్థులను అవమానించేలా మాట్లాడటం తగదని విమర్శించారు. విద్యాశాఖ బాధ్యతలను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన అనంతరం రోడ్డుపై బైఠాయించిన బీజేవైఎం కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారని నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వాల్దాస్ అరవింద్ గౌడ్, బీజేపీ టౌన్ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, బీజేవైఎం నాయకులు ప్రేమ్, గణేష్, నర్సింగ్, రవి, రమేష్, గిరి, ప్రవీణ్, మధు, బబ్లూ, సన్నీ, మహేందర్, శ్యామ్ గౌడ్, చందు, సాయి, రాజేష్, దశరథ్, అనిల్, రాహుల్, సాయి గౌడ్, విక్రమ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర సర్కిల్ లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పర్యవేక్షణ లో కోలా బీజేపీ అధ్యక్షులు బలరాజ్ యాదవ్




**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ (ఎస్ ఐ ఆర్)కార్యక్రమం ప్రవాస యోజన మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్లోని యాదగిరి పల్లి గ్రామంలో సీనియర్ నాయకులు కందికొండ చంద్రశేఖర్ గౌడ్ ఇంటిలో బూత్ అధ్యక్షులు మరియు బి ఎల్ ఏ 2 లతో కలిసి ఎస్ ఐ ఆర్ కార్యక్రమం చివరి మూడు రోజులే ఉన్నందున ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ను పూర్తి స్థాయిలో పర్యవేక్షించారు. ఎస్ఈఆర్ విషయంపై చర్చించి పార్టీ నిర్ణయించిన బిఎల్ఎ 2 లు పూర్తి సమయం కేటాయించి పనిచేయాలని తెలియజేయడం జరిగింది. తదుపరి అల్పాహారం చేయడం జరిగినది. అదేవిధంగా కీసర డివిజన్లోని ప్రతి గ్రామంలో తిరిగి (ఎస్ ఐ ఆర్) పని వేగవంతం చేయాలని బిఎల్ఎ టు లను మరియు బిఎల్ఓ లను సంబంధిత అధికారులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమల్ రెడ్డి, కీసర డివిజన్ ఇన్చార్జ్ ఒ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరారశీ జగన్ గౌడ్, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్ జిల్లా బి జె కె ఎం ప్రధాన కార్యదర్శి కొలిచేలిమి కృష్ణ , ప్రధాన కార్యదర్శిలు నల్ల వెంకటరెడ్డి, అబ్రబోయిన నాగరాజు ముదిరాజ్, మండల నాయకులు గోసుల శ్రీనివాస్, తరే సత్యనారాయణ, ఉప్రోజీ నరసింహ చారి, పొట్ట ఆంజనేయులు, నర్సంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ యాదవ్ , దుర్గం వేణు యాదవ్, బర్లపాటి ఆంజనేయులు, బత్తుల కుమార్, బర్లపాటి నర్సింగ్ రావు, రామిడి ప్రభాకర్ రెడ్డి, దాయర శ్రీనివాస్, కొండల్ రెడ్డి మరియు చీర బాలేష్, చందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఆలయ కమిటీ సభ్యులకు బోనాల పండుగ చెక్కులు పంపిణీ



**కూకట్ పల్లి ఆగస్టు 01 (వాస్తవ తెలంగాణ )**తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపమైన ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భరత్ నగర్ శ్రీ హరిహర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, కుకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కూకట్ పల్లి బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు ముఖ్య అతిథిగా పాల్గొని అందజేశారు. తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పండుగలను వైభవంగా నిర్వహించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణ రాజ్ పుత్ రాజేష్ గౌడ్, కలికోట శంకర్ , అరవింద్ రెడ్డి ,మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్,మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ లో పలు సమస్యలపై ఏఈ తో సాయి కిరణ్ గౌడ్ పర్యవేక్షణ.. పరిష్కారానికి కృషి..




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పళ్ళ కాలనీలలో ఉన్న సమస్యలను సందర్శించిన వేణుగోపాల్ ఏ ఈ రోహిత్ మల్లాపూర్ మాజీ అధ్యక్షుడు కప్పర్ సాయికిరణ్ గౌడ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం అని కాలనీ వాసులకు కోరడం జరిగింది.

# స్టూడెంట్స్ కు సర్టిఫికెట్లు అందజేసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్




**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** మనూర్ మండలం ఎల్గోయి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎస్సీ విద్యార్థులకు శనివారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రతిభ శేఖర్ కుల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కులధ్రువీకరణ పత్రాలు విద్యార్థుల విద్యా ప్రగతికి,ప్రభుత్వ సంక్షేమ పథకాల సద్వినియోగానికి,ఉద్యోగ అవకాశాలకు,స్కాలర్షిప్ లకు ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.బి. విష్ణుసాగర్,నాయబ్ తహసీల్దార్ వి. ఆదర్శ్ కుమార్,గ్రామ సర్పంచ్ శివాజీరావు పాటిల్,ఉప సర్పంచ్ అంజన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. దేవిసింగ్,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# స్టూడెంట్స్ కు సైకిళ్ల పంపిణి

**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** మనూర్ మండలం ఎన్.జి. హుక్రానా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని కొందరు విద్యార్థులకు శనివారం సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షులు శంకరప్ప,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.దేవీసింగ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు,సత్యసాయి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు సైకిళ్లు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# మాదకద్రవ్య రహిత భారతానికి యువశక్తి సంకల్పం

**ఆగస్టు 2న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా “నషా ముక్త యువ సంకల్ప్ అభియాన్”**
**దేశవ్యాప్తంగా పది వేలకుపైగా కేంద్రాల్లో యువతతో ప్రధానమంత్రి వర్చువల్ సంభాషణ**
**తెలంగాణలో నాలుగు ప్రధాన కేంద్రాలు, మరో ఐదు జిల్లాల్లో ప్రత్యేక కార్యక్రమాలు**
**కోటి మందికిపైగా యువతతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ**
**అవగాహన ర్యాలీలు, యువజన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు విస్తృత ఏర్పాట్లు**
**విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖల సమిష్టి భాగస్వామ్యం**
**మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై యువతకు చైతన్యం కల్పించడమే ప్రధాన లక్ష్యం**
**వికసిత భారత లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపు**




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** మాదకద్రవ్యాల నిర్మూలనకు యువతను భాగస్వామ్యం చేస్తూ దేశాన్ని ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన దిశగా నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆగస్టు 2న రాష్ట్రవ్యాప్తంగా “నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ -- సంకల్ప్ అభియాన్'' నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ జాతీయ ఉద్యమంలో భాగంగా ప్రధానమంత్రి దేశంలోని యువతతో వర్చువల్‌గా సంభాషించి, పది వేలకుపైగా కేంద్రాల్లో ఒక కోటి మందికిపైగా యువతతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయించనున్నారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించి, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. తెలంగాణలో హైదరాబాద్‌లోని శ్రీనిధి విజ్ఞాన సాంకేతిక విద్యాసంస్థ, రంగారెడ్డి జిల్లాలోని సి.ఎం.ఆర్. సాంకేతిక విద్యా ప్రాంగణం, సిద్ధిపేటలోని కావేరి విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదనంగా మరో ఐదు జిల్లాల్లో జిల్లా స్థాయి కార్యక్రమాలు చేపట్టి యువత, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సంస్థలతో కలిసి మాదకద్రవ్య రహిత యువ ప్రతిజ్ఞ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సామూహిక ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీలు, యువజన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పిస్తూ, సమాజంలో చైతన్యం పెంపొందించేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా పరిపాలన, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, జాతీయ సేవా పథకం, జాతీయ కేడెట్ దళం, యువజన సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ఆధ్యాత్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలతో మై భారత్ తెలంగాణ విస్తృత స్థాయిలో సమన్వయం చేపట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకుడు చి. అన్వేష్ మాట్లాడుతూ, మాదకద్రవ్య రహిత భారత నిర్మాణంలో యువతే ప్రధాన శక్తి అని పేర్కొన్నారు. ఈ ఉద్యమం కేవలం అవగాహన కార్యక్రమం మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే జాతీయ సంకల్పమని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి యువకుడు, ప్రతి విద్యాసంస్థ, ప్రతి ప్రభుత్వ శాఖ, ప్రతి సామాజిక సంస్థ ఆగస్టు 2న జరిగే కార్యక్రమంలో చురుకుగా పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషి, యువశక్తి భాగస్వామ్యంతో వికసిత భారత్--2047 లక్ష్యాన్ని సాకారం చేయగలమనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా పౌర్ణిమ జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్



**కూకట్ పల్లి ఆగస్టు 01 (వాస్తవ తెలంగాణ )** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కార్యాలయ పౌర్ణిమ జన్మదిన సందర్భంగా ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,పౌర్ణిమ ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం, విజయాలతో నిండిన సుఖసంతోషాల జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఆమె కోరుకున్న ప్రతి లక్ష్యం నెరవేరి, జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం పౌర్ణిమ, బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, మిఠాయిలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రామారావు, రమణ, కామినేని వాసు, అస్లాం, శ్రీనివాస్, మహేష్, నాగార్జున, అరుణ్, బాలరాజు, సృజన్, పర్వేట్, సంధ్య, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ అంబేద్కర్ నగర్‌లో SIR కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ మల్కాజ్గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ బోడుప్పల్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మకు కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీ తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరయ్యారు. అలాగే మేడ్చల్ నియోజకవర్గ ఎస్ ఐ ఎస్ ఇన్‌చార్జి శ్రీ గజ్జల కాంతం పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ప్రాధాన్యతను వివరిస్తూ, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పురోహిత అర్చక రత్న బిరుదుతో ఏల రాము రామానుజాచార్యకు ఘన సత్కారం చింతల్ పురోహితునికి అరుదైన పురస్కారం

**కుత్బుల్లాపూర్ : వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ పురోహితునికి అరుదైన పురోహిత అర్చక రత్న బిరుదుతో ఏల రాము రామానుజాచార్యకు ఘన సత్కారం లభించింది. అఖిల భారత పద్మ బ్రాహ్మణ సంఘం 28వ వార్షికోత్సవ వేడుకలు ఇటీవల తమిళనాడు లోని శ్రీరంగంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గిరి గుట్ట చింతల్ ద్వారకానగర్కు చెందిన ప్రముఖ పురోహితుడు ఏల. రాము రామానుజాచార్యకు ఆయన అందిస్తున్న విశిష్టమైన పౌరోహిత్య, ఆధ్యాత్మిక సేవలను గుర్తించి పురోహిత అర్చక రత్న బిరుదుతో సత్కరిం చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం జాతీయ అధ్యక్షులు గుర్రం బొజ్జయ్య శాస్త్రి, తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు రుద్ర పాండు శాస్త్రి, ప్రముఖ పండితులు సీత వంశీ భట్టాచా ర్యులు మాట్లాడుతూ రాము రామానుజాచార్యులు ఎన్నో సంవత్సరా లుగా పౌరోహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తూ ధార్మిక విలువ లను సమాజంలో పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీ యమని కొనియాడారు. ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల కుటుంబ సభ్యులు, శిష్యులు, భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ రాము రామానుజాచార్యులకు అభినందనలు తెలిపారు.




# ఘట్‌కేసర్‌లో 18 ఏళ్లుగా పూర్తికాని ఆర్‌ఓబీ నిర్మాణంపై బీజేపీ నిరసన



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** ఉప్పల్ జోనల్ ఘట్‌కేసర్ సర్కిల్ లో గత 18 సంవత్సరాలుగా పూర్తికాకుండా ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓ బి) నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, గత 18 ఏళ్లలో 13 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది , 5 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నది అధికారంలో ఉన్నప్పటికీ బ్రిడ్జి నిర్మాణం పూర్తికాలేదని విమర్శించారు. ఇకపై కూడా పనులు వేగవంతం చేయకపోతే భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని జిల్లా నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బుద్ధి శీనన్న, విక్రం రెడ్డి, నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి, నాగారం బీజేపీ కార్యదర్శి మామిడి జంగారెడ్డి,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, దమ్మాయిగూడ బీజేపీ అధ్యక్షులు నరేష్ పటేల్, గోలి సంపత్,మెరుగు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794